# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక సూర్య

www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం 09 జనవరి 2025 , పేజీ 06




## మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారతే లక్ష్యంగా

# ప్రభుత్వ నిర్ణయాలు

◆ మహిళల ఆర్థికాభివృద్ధి కొరకు ఇందిరా మహిళా శక్తి పథకం ◆ స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు ◆ 5 సంవత్సరాల కాలంలో 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడం ◆ మహిళలకు వడ్డీ లేని రుణాలను పెద్ద ఎత్తున అందుబాటులోకి తీసుకురావడం ◆ టి.జి. రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తు చేసుకోవచ్చు ◆ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

4 లో





## మహిళా సాధికారతే ధ్యేయంగా

# ప్రభుత్వం పనిచేస్తుంది

**- రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు నెలకొల్పి వేయి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య పరస్పర ఒప్పందం ఖరారయ్యిందని తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్ తదితరులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం ఆయా జిల్లాల కలెక్టర్లతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియపై ప్రగతిని సమీక్షించారు. ఐదు సంవత్సరాల వ్యవధిలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించిందని, ఈ దిశగా మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ( మిగితా 5లో )

## ప్రజా మూత్రశాలల నిర్మాణ పనులను

# త్వరగా పూర్తి చేయాలి...జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ప్రజా మూత్రశాలల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపాలిటీలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఎన్. ఎస్. క్లీన్ అండ్ గ్రీన్ సేవా సంతన్ స్వచ్ఛంద సంస్థ చేపడుతున్న పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణ పనులను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీని శుభ్రంగా ఉంచడంలో భాగంగా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పురుషులకు, మహిళలకు వేరువేరుగా మూత్రశాలల నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. వ్యాపారులకు, మార్కెట్ కు వచ్చే ప్రజలకు ఈ మూత్రశాలలు ఎంతో సౌకర్యంగా ఉంటాయని, ఈనెల 26వ తేదీ నాటికి పనులు పూర్తిచేసి ప్రారంభించేందుకు సిద్ధం చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం నజురుల్ నగర్ లో సోలార్ ప్లాంట్ స్థల పరిశీలన చేసి అధికారులతో పలు సూచన సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ తహసిల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మున్సిపల్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళల ఆర్థిక

# సాధికారతతోనే ఎదుగుదల



**- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

మహిళలు ఆర్థికంగా సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని ప్రజా భవన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సి.ఎం.డి. కృష్ణ భాస్కర్ లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఇప్పటికే ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య కుదిరిన ఒప్పందం నేపథ్యంలో భవిష్యత్తు కార్య చరణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నూతన విద్యుత్తు పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం కుదిరిన పందాన్ని జిల్లాల వారీగా అధికారులు ఉపయోగించుకుని అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ( మిగితా 5లో )

# సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జనవరి 8, సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోలార్ ప్లాంట్ల స్థల సేకరణ పై సంబంధిత అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని మండలాల్లో అధికారులు సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ప్రస్తుత విద్యుత్ ఉప కేంద్రాలకు సమీపంలోని ప్రభుత్వ భూములు, వినియోగానికి వీలుకాని భూములను గుర్తించి నివేదికలను సిద్ధం చేయాలన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర సంబంధ అధికారులందరూ సంయుక్త సర్వే నిర్వహించి సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన భూముల్ని గుర్తించాలన్నారు. ఒక్కో సోలార్ ప్లాంట్ ఏర్పాటునకు ఐదు ఎకరాలకు పైగా భూమి అవసరమని తెలిపారు. సౌరశక్తి వినియోగాన్ని పెంచేందుకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలని అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే చివరి అంకానికి చేరుకుందని తెలిపారు. ఇప్పటివరకు నిర్వహించిన సర్వే వివరాలను మండలాల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన సర్వేను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు సమర్పించిన వారిని గుర్తించి వాటిని రద్దు చేయాలన్నారు. మరణించిన, వలస వెళ్లిన దరఖాస్తుదారులను గుర్తించి జాబితా నుంచి వారి పేర్లను తొలగించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎడి ల్యాండ్ సర్వేయర్ సుదర్శన్, గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సూర్య

గురువారం 09 జనవరి 2025

# నిరుపేదలకు అండగా ఉంటా

## ....ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

**ముధోల్,సూర్య మేజర్ న్యూస్**

నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. దీంతో ప్రభుత్వం ద్వారా మంజూరైన 37షాది ముబారక్, కల్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమా వేశంలో మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా సీ ఎం రిలీ ఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.5లక్షల 20వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీకాంత్, మాజీ జడ్పీటీసీ లక్ష్మి నర్సా గౌడ్, మండల అధ్యక్షులు కోరి పోతన్న,మాజీ ఎంపీటీసీలు దేవోజీ భూమేష్, దేవన్న,నాయకులు తాటీవార్ రమేష్ ,ధర్మ



పూరీ శ్రీనివాస్, బాలు,గడ్డం అనిల్, కసారం శ్రీకాంత్,మాజీ సర్పంచ్ లు రవి కిరణ్ గౌడ్, దత్తు,రాం చందర్, నిమ్మ పోతన్న,విజేష్,ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, రెవెన్యూ, అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది,నాయకులు లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# పలు పాఠశాలలను సందర్శించిన డీఈవో

**జన్నారం, జనవరి 08, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలోని కొత్తపేట ప్రాథమిక పాఠశాల తో పాటు ఇంధన్ పల్లి అప్పర్ ప్రైమరీ స్కూల్ ను అలాగే కేజీబీవీ కిష్టాపూర్ పాఠశాలను బుధవారం మంచిర్యాల డిఈఓ యాదయ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేజీబీవీ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. చక్కగా చదువుకొని ఉన్నత



శిఖరాలకు ఎదగాలని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలన్నారు. మొదటినుంచి జన్నారం మండలం విద్యలో ప్రథమ స్థానంలో ఉందని అదే తరహాలో కొనసాగించాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ విజయ్ కుమార్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి ఉన్నారు.

# ఘనంగా భీమదేవర జెండా పండుగ

**చింతలమానేపల్లి, జనవరి 8, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో , కర్జవెల్లి గ్రామంలో బుధవారం ఆదివాసి కోలావర్ సంఘం కులస్తుల భీమదేవర జెండాను భాజా



భజంత్రీలతో ఆదివాసి మహిళలు మంగళ హారతులతో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించి భీమదేవర గద్దె వద్ద పూలు అలంకరించి కొబ్బరికాయలు కొట్టి జిల్లా అధ్యక్షులు బుర్రి పోశయ్య, కర్జవెల్లి గ్రామంలో పూజారి నాయిని భీమయ్య 23వ బీమ్ దేవర జెండాను ఆవిష్కరించారు. అనంతరం భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారులు, ఆదివాసి కుల పెద్దలు, ఇతర కుల పెద్దలు, యువత, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# బ్రహ్మణ్ గావ్ ఎత్తి పోతల పరిశీలించిన ఎమ్మెల్యే రామరావ్ పటేల్

## -గత పాలకుల నిర్లక్ష్యంతో కోట్ల నిధులు వృధా అయ్యాయి

## -కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించినందుకు ధన్యవాదాలు

**ముధోల్, జనవరి 8,సూర్య మేజర్ న్యూస్**

6 వేల ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యంగా అప్పటి ప్రభుత్వం 80 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి బ్రహ్మణ్ గావ్ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించినప్పటికీ, ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో ఎత్తిపోతల లిఫ్టింగ్ పరికరాలు దొంగతనానికి గురవ్వడం రైతంగానికి చుక్క నీరు అందలేదు. ఈ విషయాన్ని అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ శాసనసభ దృష్టికి తీసుకు రావడంతో మంత్రి ఉత్త కుమార్ రెడ్డి స్పందించారు. యుద్ధప్రాతిపాదికన ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేస్తామని చెప్పడంతో అందులో భాగంగానే ఎమ్మెల్యే రైతులతో కలిసి ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. లిఫ్ట్ ప్రాంతంలో ఎలక్ట్రానిక్ పరికరాలు, పంపింగ్ పనులకు సంబంధించిన పరికరాలు దొంగతనానికి గురయ్యాయి. ఈ సందర్భంగా ఏమేం సౌకర్యాలు కావాలో రైతులు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యను శాసనసభ దృష్టికి తీసుకురావడంతో ప్రభుత్వం తక్షణ సహాయంగా 6 కోట్ల రూపాయల నిధులు ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే గన్నోరా, రువి, రువి తండా, బ్రహ్మణ్ గావ్, కిర్గుల్ కె, కిర్గుల్ బి. గ్రామాల్లో 6000 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు నర్సా గౌడ్, సుదర్శన్, సతీష్ రెడ్డి, తాటివార్ రమేష్, మాజీ ఎంపిటిసిలు దేవోజీ భూమేష్, లక్ష్మి నారాయణ, కిష్టారెడ్డి, రాజు, బాలాజీ, శేఖర్, జాధవ్ అంబర్ సింగ్, జాధవ్ గడ్డెన్న, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ఫో ర్స్ స్మార్ట్ స్కూల్‌లో

# ముందస్తు సంక్రాంతి వేడుకలు.

**మంచిర్యాల టౌన్, జనవరి 8,సూర్య మేజర్ న్యూస్ :**




మంచిర్యాల జిల్లా కేంద్రం లోని కాలేజీ రోడ్ లో ని ఆల్ఫో ర్స్ స్మార్ట్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆల్ఫో ర్స్ స్మార్ట్ స్కూల్ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ద్వారా మన సంప్రదాయాలు పరిరక్షిస్తూ, భవిష్యత్ తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాల విశిష్టత తెలుపాలని కోరారు. సంక్రాంతి పండుగ అంటేనే కర్షకుల పండుగాని, విద్యార్థులకు రైతుల విలువ తెలయజేయాలని తల్లిదండ్రులకు సూచన చేశారు. పాఠశాలలో పండుగ వాతావరణం నెలకుంది, పిల్లలు అట,పాటలతో ఉత్సాహంగా గడిపారు. పాఠశాలను సుందరగా అలకరించి, భోగి మంట ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్,వైస్ ప్రిన్సిపాల్ వెంకటేష్,ఉపాధ్యాయలు, తల్లిదండ్రులు,తదితరులు పాలుగోన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు

# దూరంగా ఉండాలి-సీఐ నవీన్ కుమార్

**సోన్, జనవరి 8 సూర్య మేజర్ న్యూస్:**

జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండలంలోని న్యూ వెల్మల్ బొప్పారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలో బుధవారం విద్యార్థులకు సోన్ సీఐ నవీన్ కుమార్, ఎస్సై గోపి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రోడ్డుపై మైనర్లు బండి నడిపితే యజమాని పైన కేసు నమోదు చేస్తామని అన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని అన్నారు. క్రమశిక్షణతో దేన్నైనా సాధించవచ్చని, చెడు స్నేహాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని అన్నారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్సై తాము చిన్నతనంలో విద్యార్థి దశలో, ఉన్నప్పటి జ్ఞాపకాలను, గురువులను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పాఠశాలలోని తెలుగు ఉపాధ్యాయులు కొండూరి పోతన్న రచించిన నర శతకం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాలం విద్యాసాగర్, ఇరు గ్రామాల ప్రత్యేక అధికారి రాజమల్లు, కార్యదర్శి భూపాల్ రెడ్డి,విడిసి చైర్మన్ రొడ్డ రాజేశ్వర్, కోశాధికారి గజ్జల గంగాధర్, వెంకాయి గారి శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ గోదావరి, పోలీస్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**తలమడుగు జనవరి 8 సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోని బాలుర వసతి గృహాన్ని సందర్శించిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్. ఈ సందర్భంగా తలమడుగు బిసి హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల కోసం కొత్తగా తీసికొచ్చిన మెనూ అమలు



అవుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు .అమలు అవుతుందని విద్యార్థులు చెప్పినప్పటికీ ఏ రోజు ఏమి పెట్టాలో తెలియని స్థితిలో విద్యార్థులు ఉన్న తీరు చుస్తే మెనూ అమలు తీరు అనుమాన స్పదంగా వున్నదని అయన పేర్కొన్నారు. అన్ని వసతి గృహాల్లో కచ్చితంగా కొత్త మెనూ అమలు అయ్యేలా అధికారులు ,ప్రజాప్రతినిధులు పర్యవేక్షణ చేయాలనీ అయన డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి లింగాల చిన్నాన్న, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అగ్గిమల్ల స్వామి పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

## - వాంకిడి ఎస్ఐ ప్రశాంత్.

**వాంకిడి జనవరి 8,సూర్య మేజర్ న్యూస్**

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై ప్రశాంత్ అన్నారు. బుధవారం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సైబర్ నేరాలపై పోలీసులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రశాంత్ మాట్లాడుతూ ఫోన్ పే, గూగుల్ పే, పేటియం వంటి తదితర బ్యాంకింగ్ సేవలు వినియోగించే క్రమంలో జాగ్రత్తగా ఉండాలని, ఓటిపి ఆధార్ నంబర్ అకౌంట్ నెంబర్ వంటిని గోప్యంగా వాడుకోవాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 నంబరుకు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# వృత్తి విద్య నైపుణ్యలతోనే స్వయం ఉపాధి సాధ్యమవుతుంది

## -నిర్మల్ జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురాం

**భైంసా టౌన్,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరుశురాం బుధవారం భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ద్వారా అందిస్తున్న వృత్తివిద్య కోర్సులలో చేరడం ద్వారా వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని చిన్న వయసులోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతారని కళాశాల విద్యార్థులకు సూచించారు. అంతేగాకుండా రానున్న పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురుకృపా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్,కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,అధ్యాపకులు నరేష్ గౌడ్, హారిత, శ్రీదేవి, మనీషా, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.





# విద్యాబుద్ధులు నేర్పిన గురువుకు నివాళి

## - శోకసంద్రంలో మందమర్రి విద్యార్థులు

**బెల్లంపల్లి, జనవరి 8, సూర్య మేజర్ న్యూస్:**

మందమర్రి కోల్‌బెల్ట్ ప్రాంతమైన మందమర్రి పట్టణంలో 40 ఏళ్ల క్రితం కేకే విద్యావిహార్ పేరిట ప్రైవేటు పాఠశాలను ప్రారంభించి సుదీర్ఘ కాలం పాటు కొనసాగించి ఎంతో మంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన కేకే విద్యావిహార్ కారస్పాండెంట్ షౌకత్ అలీ అనారోగ్యం కారణంగా మంగళవారం రోజున రాత్రి హైదరాబాద్‌లో మృతి చెందారు. తమను తీర్చిదిద్దిన గురవును కడసారి చూపునకు ఎంతో మంది విద్యార్థులు మందమర్రి నుంచి తరలివెళ్లి అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు.


షౌకత్ అలీ ( ఫైల్ ఫోటో )

### అంకితభావంతో కలిగిన ఉపాధ్యాయుడు..

బొగ్గుగనులు ప్రారంభంలో ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల నుంచి వేలాది మంది గనుల్లో పనిచేసేందుకు కార్మికులుగా మందమర్రికి తరలివచ్చి ఇక్కడ స్థిరపడ్డారు. ఆ సమయంలో కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కేకే విద్యావిహార్ పాఠశాలను షౌకత్ అలీ ప్రారంభించారు. పాఠశాల నిర్వహణను వ్యాపర వస్తువుగా కాకుండా ఎంతో అంకితభావంతో అర్హత కలిగి ఉపాధ్యాయులను నియమించి ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించారు. ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు దేశవిదేశాల్లో ఎంతో ఉన్నతమైన స్థాయిల్లో ఉన్నారు. వారి ఉన్నత స్థానాలకు షౌకత్ అలీ పునాదులు వేసిన విషయాన్ని ప్రతీ విద్యార్థి గుర్తు చేస్తునే ఉంటాడు. పాఠశాల నిర్వహణలో షౌకత్ అలీ ది ప్రత్యేక స్థానం హై స్కూల్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులతో పాటు ప్రయోగాధారిత విద్యాను ప్రోత్సహించడం, వ్యక్తిత్వ వికాసం లాంటి తరగతులను ప్రారంభించి ఎంతో మంది విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు కృషి చేశారు. మందమర్రి ఏరియాలో చాలా ఏళ్ల పాటు కేకే విద్యావిహార్, కేకే బ్రిలియంట్స్ అకాడమీ పేరుతో కొనసాగిన షౌకత్‌అలీ విద్యా సంస్థలకు ఎంతో గుర్తింపు వచ్చింది. ఆ అభిమానంతో అనేక మంది విద్యార్థులు ఇటీవలి కాలం వరకు సార్‌తో సోషల్ మీడియాలో కాంటాక్ట్‌లో ఉన్నారు. తన విద్యార్థులందరి యోగ క్షేమాలు, విజయాలను సోషల్ మీడియా ద్వారా అభినందించే షౌకత్‌అలీ ఇటీవల అనారోగ్యం బారిన పడ్డారు. ఆయన సేవలు, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వందలాది మంది విద్యార్థులు అంత్యక్రియలకు తరలివెళ్లరు. షౌకత్ అలీ కి ఇద్దరు కుమారులు భార్య ఉన్నారు. ఉద్యోగ రీత్యా కుమారులు హైదరాబాద్‌లో స్థిరపడడంతో షౌకత్ అలీ వారితోనే ఉంటూ అక్కడే మృతి చెందారు.

### వాలీబాల్ కీట్‌ను

# పంపిణి చేసిన ఏఎస్పి చిత్త రంజన్

**జైనూర్ జనవరి 8 మేజర్ సూర్య న్యూస్**

జైనూర్ పోలీస్ స్టేషన్ ను బుధవారం ఏఎస్పి చిత్త రంజన్ ఆకస్మికంగా సందర్శించారు. ఆయనకు జైనూర్ ఎస్సై సాగర్ పోలీస్




సిబ్బందితో కలసి ఘన స్వాగతం పలికారు..అనంతరం జైనూర్ మండల కేంద్రంలోని మార్లవాయి గ్రామ యువకులకు ఎస్సై డోలకాసి సాగర్ తో కలసి వాలీ బాల్ కిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పి మాట్లాడుతూ యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలతోపాటు చదువులో రాణించాలన్నారు.గంజాయి,మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ ఎస్సై రామకృష్ణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్రోపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిస్కరణ

**బెల్లంపల్లి, జనవరి 8, సూర్య మేజర్ న్యూస్:**

తాండూరు మండలంలోని జెడ్పిహెచ్ఎస్ రెచిని పాఠశాలలో రాష్ట్రోపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ను మండల ఎంపిడివో శ్రీనివాస్,యంఇఓ మల్లేష్,లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులను పాఠశాలలోని వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎస్టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు భట్టారి వెంకటేశ్వర్లు,మాట్లాడుతూ మండలంలోని పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న మన ఊరు మనబడి,అమ్మ ఆదర్శ పాఠశాలలకు నిధులు వీలయినంత తొందరగా విడుదల చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పదీప్, ఉపాధ్యాయులు బగ్గని రవికుమార్, రత్నయ్య, రవిబాబు, శ్రీనివాస్, కిష్ట గౌడ్, పిడి సంతోష్, సుకుమాంజలి, నాగమణి,ఎలిజబెత్ రాణి,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## తిర్యాని మండల ఎస్సైగా శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరణ

**తిర్యాని,జనవరి 8,సూర్య మేజర్ న్యూస్**

తిర్యానీ మండల ఎస్సైగా ఎంబడి శ్రీకాంత్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం పని చేస్తున్న మాధవ్ గౌడ్ ములుగు జిల్లాకు బదిలీపై వెళ్లగా అతని స్థానంలో శ్రీకాంత్ ఎస్సై బాధ్యతలు చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పోలీస్ సిబ్బంది నూతన పాత ఎస్సైలను శాలువాలతో సన్మానించారు.



### సైబర్ నేరగాళ్ల పట్ల

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై శ్రీకాంత్

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీకాంత్ అన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలో స్థానిక కొమరం భీం



చౌరస్తాలో సైబర్ నేరాలపట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రేబ్బన సర్కిల్ సిఐ బుద్దే స్వామి ఆధ్వర్యంలో మండల ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఇతర తెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. వారు అడిగే వివరాలను తెలుపకూడదని ఎవరైనా మేం పోలీసులం మీ పైన కేసులు ఉన్నాయి అని ఫేక్ ఫోన్ కాల్స్ వస్తే వెంటనే సంబంధిత పోలీస్ శాఖకు సమాచారం అందించాలని తెలిపారు. ఇతర తెలియని వ్యక్తులు ఓటీపీలు అడిగినప్పుడు చెప్పరాదని సూచించారు. తెలియని వ్యక్తుల నుంచి వీడియో కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అలాంటి కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ రాథోడ్ నారాయణ కానిస్టేబుల్స్ శంకర్ అనిల్,శివ కృష్ణ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### నూతన వాటర్ ట్యాంక్

# మంజూరి కోసం వినతి పత్రం

**లక్ష్మణ చాంద, జనవరి 8,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో నూతన వాటర్ ట్యాంక్ మంజూరి కోసం బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుకు గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ మాట్లాడుతు ప్రస్తుతం ఎన్నో ఏళ్ల క్రితం నిర్మాణం చేసిన 90 వేల లీటర్ల వాటర్ వాటర్ ట్యాంకు ఇప్పుడు శిథిలావస్థకు చేరిందని అన్నారు. దానికి బదులుగా ప్రస్తుతం నూతన వాటర్ ట్యాంకు మంజూరు చేయాలని గ్రామస్తులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు రాజేశ్వర్, మాజీ ఎంపీపీ సభ్యులు నరేష్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్, నాగేష్, సమ్మెట రవి, రజనీకాంత్, అజయ్, కిరణ్ కుమార్, రాజశేఖర్, రమేష్, సుమలత తదితరులు పాల్గొన్నారు.



### మిషన్ భగీరథ గుంతలు

# పూడ్చిచే నాధుడు కరువాయే

## - పట్టించుకోని గ్రామ పాలన అధికారులు,

## - ఆచూకి లేని కోకస్ మన్నూర్ ప్రత్యేక పాలన అధికారి

## - అవస్థలు పడుతున్న కాలనీవాసులు

**ఇచ్చోడ, జనవరి 08, సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని కోకస్ మన్నూర్ గ్రామంలో గత నెల రోజులుగా మిషన్ భగీరథ పైపుల లీకేజీ అయితుందని తవ్విన గుంతలు అలాగే మూలుగుతున్నాయి. లీకేజీ అయిందనే నెపంతో ఆ లీకేజ్ను ప్యాక్ చేసిన తర్వాత కూడా దానిని సగం వరకు మట్టిని కప్పి మిగతా సగం అలానే వదిలేయడం వలన కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుంది. రాత్రి సమయాల్లో పిల్లలు,పెద్దలు,వృద్ధులకు చాలా ఇబ్బందికరంగా మారిన గుంతలను తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి పూడ్చాలని ప్రజలు కోరుచున్నారు.



# మహిళల సంక్షేమం,ఆర్థిక సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వ నిర్ణయాలు

**- రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం హైదరాబాద్లోని ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ఇంధనశాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి లోకేష్, సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మహిళల సంక్షేమం, సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధి కొరకు వివిధ వ్యాపార అంశాలలో మహిళలను ప్రోత్సహిస్తూ రుణ సదుపాయం కల్పించి రాయితీ అవకాశం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య కుదిరిన ఒప్పందం నేపథ్యంలో స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు భవిష్యత్తు కార్యచరణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నూతన విద్యుత్తు పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం కుదిరిన ఒప్పందాన్ని జిల్లాల వారీగా అభివృద్ధి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలని ఉద్దేశంతో ప్రభుత్వం ముందడుగు వేస్తుందని, ఈ



క్రమంలో మహిళలకు వడ్డీ లేని రుణాలను పెద్ద ఎత్తున అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి అవసరమైన వసతులు కల్పించాలని తెలిపారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించి, అందులో ఉన్న ఇరిగేషన్, ఆర్.ఓ.ఎఫ్.ఆర్., రెవెన్యూ భూములను అధికారులు గుర్తించాలని, ప్లాంట్ ఏర్పాటులో రుణ సదుపాయం కోసం బ్యాంక్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. మహిళా సంఘాల భూములలో ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించడం జరిగిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి ఖరారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో మహిళా సంఘాల గుర్తింపు, భూముల సేకరణ, బ్యాంకుల నుండి ఆర్థిక చేయూత వంటి అంశాలపై సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, 1 మెగా వాట్ ఉత్పత్తికి 3.5 ఎకరాల నుండి 4 ఎకరాల భూమి అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 100 ఎకరాల నుండి 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 వేల 500 ఎకరాల నుండి 4 వేల ఎకరాలు సేకరించవలసి ఉంటుందని తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. సోలార్ విద్యుత్ అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాలలోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంట సాగు చేసుకుని అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు 4 నుండి 5 ఎకరాల భూమి అవసరం ఉంటుందని, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాల ఆర్.ఓ.ఎఫ్. ఆర్. పట్టా భూములను ఇప్పటి వరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయడం జరిగిందని, ఉపాధి హామీ, గిరిజన శాఖలు, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నింటిని సమన్వయం చేసుకొని సంబంధిత రైతులకు ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి కుసుమ్ పథకంలో భాగంగా రైతులు 2 మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకుని అవకాశం ఏర్పడిందని, ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. టి.జి. రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తు చేసుకోవచ్చని, తద్వారా తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉంటుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కొరకు జిల్లాలో 10 ఎకరాల భూమిని గుర్తించడం జరిగిందని, మిగతా భూమిని త్వరలోనే గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలు, రైతుల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివ్ఆశిష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మొక్కజొన్న పంటలో

# యూరియా అధికంగా వాడవద్దు

**సోన్, జనవరి 8 సూర్య మేజర్ న్యూస్:**

మొక్కజొన్న పంటలో యూరియా అధికంగా వాడ కూడదని ఏవో వినోద్ కుమార్ అన్నారు. మండలంలోని లోకల్ వెల్మల్ గ్రామంలో



బుధవారం మొక్కజొన్న పంటలను పరిశీలించడం జరిగిందని, మొక్కజొన్నలో అధిక మొత్తంలో యూరియా వాడటాన్ని గమనించడం జరిగిందని, కావున రైతులు సరైన మోతాదులోనే యూరియా ని వాడవలెనని సూచించారు. అలాగే వరి నారుమడులలో చలి ప్రభావం వల్ల అక్కడక్కడ చీడపీడలు ఆశించే అవకాశం ఉందని కావున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు భీమేశ్వర్, గంగాధర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి పెట్టండి

**- నిర్మల్ డి ఈ ఓ రామారావు**

**సోన్, జనవరి 8 సూర్య మేజర్ న్యూస్:**

చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సాధించాలని నిర్మల్ జిల్లా డీఈవో రామారావు అన్నారు. బుధవారం మండలంలోని కేజీబీవీ పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బందికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.. గత కొన్ని రోజులుగా కేజీబీవీ సిబ్బంది రిలే నిరాహార దీక్ష చేపట్టారని తెలిపారు.దీంతో విద్యార్థులకు పాఠ్యాంశాలు పూర్తి కాలేదని, సకాలంలో ప్రత్యేక తరగతులు నిర్వహించి పాఠ్యాంశాలు పూర్తి చేయాలని కోరారు.ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థులకు సిలబస్ త్వరగా పూర్తి చేసి, వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని ప్రత్యేక అధికారి లతా దేవికి తెలిపారు. పదవ తరగతి విద్యార్థులతో వివిధ సబ్జెక్టుల గురించి మాట్లాడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

**– జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**రెబ్బెన , సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని రెబ్బెన మండలం నంబాల గ్రామంలో గల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజన నాణ్యత, పరిసరాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలలో విద్యార్థులకు త్రాగునీరు, మూత్రశాలల సౌకర్యాలపై ప్రధానోపాధ్యాయుడిని వివరాలు అడిగి తెలుసుకొని, అదనపు బోరు మంజూరు చేయాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో భాగంగా పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా నూతన మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని, తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని, అదనపు తరగతులు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కాకుండా క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వార్షిక పరీక్షల ఫలితాలలో జిల్లాను ముందంజలో ఉంచేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అనంతరం నంబల గ్రామంలో సోలార్ ప్లాంట్ భూమి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రెబ్బెన తహసిల్దార్ రాంమోహన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు





# మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది

## ... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**మొదటి పేజీ తరువాయి..**

ఈ ఆర్థిక చేయూతను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకుంటూ సమర్థవంతమైన వ్యాపార లావాదేవీలతో ఆర్థిక పరిపుష్టికి అధికారులు తోడ్పాటును అందించాలని సూచించారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం ఇప్పించేలా చొరవ చూపాలన్నారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలోనే వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆసక్తి, అర్హత కలిగిన మహిళా సంఘాలను గుర్తించి, భూసేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం అందించే ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. సోలార్ ప్లాంట్ల ద్వారా ఒక మెగావాటు విద్యుత్ ఉత్పత్తికి నాలుగు ఎకరాల స్థలం అవసరం అవుతుందని, దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, పట్టణాలలో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటుకు, అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. ప్రధానమంత్రి పీ.ఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు



మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉన్నందున, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.అలాగే, ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మినీ ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటు కోసం స్థల సేకరణపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, డిఆర్ డి ఓ విజయలక్ష్మి, డిటిడబ్ల్యూఓ అంబాజీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని చున్నంబట్టివాడలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర వసతి గృహంలో నూతన సంవత్సరం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు అందించిన 144 బ్లాంకెట్లను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ



అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా ఇటీవల డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని, నూతన మెనును అమలు చేస్తూ పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు సమన్వయంతో అవసరం ఉన్న వారు వినియోగించుకునేలా కలిసి ఉండాలని, విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని తెలిపారు. విద్యార్థులు చదువులో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఏకాగ్రతతో చదివి సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని, ఉత్తమ ఫలితాలు సాధించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయిలో నిలువాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మెను ప్రకారం పౌష్టికాహారంతో పాటు త్రాగునీరు ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, చదువుతో పాటు క్రీడలలో రాణించి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వసతి గృహ సంక్షేమాధికారికి, ఉపాధ్యాయులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక సాధికారతతోనే ఎదుగుదల

## - రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**మొదటి పేజీ తరువాయి....**

సంవత్సరాల కాలంలో 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలని ఉద్దేశంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో మహిళలకు వడ్డీ లేని రుణాలను పెద్ద ఎత్తున అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ తరుణంలో మహిళా సంఘాలు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి అవసరమైన వసతులు కల్పించాలని తెలిపారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించి, అందులో ఉన్న ప్రభుత్వ భూమిని అధికారులు గుర్తించాలని, ప్లాంట్ ఏర్పాటులో రుణ సదుపాయం కోసం బ్యాంక్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. మహిళా సంఘాల భూములలో ప్లాంట్ ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించడం జరిగిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి ఖరారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో మహిళా సంఘాల గుర్తింపు, భూముల గుర్తింపు, బ్యాంకుల నుండి ఆర్థిక సహాయం వంటి అంశాలపై సంబంధిత అధికారులు పనులు చేపట్టాలని, 1 మెగా వాట్ ఉత్పత్తికి 4 ఎకరాల భూమి అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 వేల ఎకరాలు సేకరించవలసి ఉంటుందని తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాలలో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీశాఖ అధికారులతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఆయా భూములలో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఇబ్బంది ఉండదని తెలిపారు. సోలార్ విద్యుత్ అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాలలోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంట సాగు చేసుకుని అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు 4 నుండి 5 ఎకరాల భూమి అవసరం ఉంటుందని, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూములలో అవకాడో




వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెంపొందడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని, రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయడం జరిగిందని, ఉపాధి హామీ, గిరిజన శాఖలు, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నింటిని సమన్వయం చేసుకొని సంబంధిత రైతులకు ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని మహానగరాలలో భారీ భవంతుల పై, గుట్టలతో విస్తరించిన భూములలో అనుకూలంగా ఉన్న వాటిపై సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని, తద్వారా ప్రభుత్వ భూముల రక్షణకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రధానమంత్రి కుసుమ్ పథకంలో భాగంగా రైతులు 2 మెగావట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకుని అవకాశం ఏర్పడిందని, ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. టి. జి. రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తు చేసుకోవచ్చని, తద్వారా తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉంటుందని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్వయం సహాయక సంఘాలు, రైతుల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిరసన

**జన్నారం, జనవరి 08, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం చింతగూడ పంచాయతీ పరిధిలో గల పాపమ్మగూడ సర్వేనెంబర్ 18/8 లోని 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇండ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పథకంలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ బుధవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో నిరుపేదలు నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పురం శెట్టి బాపు, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి రమాదేవి, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి సికిందర్, గ్రామస్తులు కోడేటి మల్లేష్, సామల పోసవ్వ, కుసినపల్లి రజిత తదితరులు ఉన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**సారంగపూర్ ,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం స్వర్ణ గ్రామంలో మద్యానికి బానిసై వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. గ్రామానికి చెందిన రాజుల సాయి అనే వ్యక్తి మంగళవారం అర్ధరాత్రి పురుగుల మందు తాగి ఇంటికి వచ్చాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నిర్మల్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# సైబర్ మోసగాళ్ల వలలో పడద్దు

## - అదనపు ఎస్సై రామయ్య

**లక్షెట్టిపేట, సూర్య మేజర్ న్యూస్ :**
సైబర్ నేరగాళ్ళ వలలో ప్రజలు పడద్దని, డిజిటల్ అరెస్ట్ లు నిజంగా ఉండవని, అదనపు ఎస్సై రామయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని కరీంనగర్ చౌరస్తాలో పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ దివాస్ డిజిటల్ అరెస్టుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్సై రామయ్య మాట్లాడుతూ ముఖ్య%శీ%గా ప్రస్తుత కాలంలో ఎక్కువగా ప్రజలు మోసపోయి చాలా డబ్బులు పోగొట్టుకుంటున్నారన్నారు. డిజిటల్ అరెస్టుకు సంబంధించిన సైబర్ క్రైమ్ ఎలా జరుగుతుందో, ప్రజలు ఎలా మోసపోతున్నారో అనే దాని గురించి వివరించారు. అసలు డిజిటల్ అరెస్టు పోలీసు వారు చేయరని, ఒకవేళ అలాంటి డిజిటల్ అరెస్టు కాల్స్ వస్తే వాటికి ఎలా స్పందించాలో , ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఒకవేళ ఎవరైనా డిజిటల్ అరెస్ట్ అయినట్లు చెబితే వెంటనే మా వెబ్సైట్ www. cybercrime.gov.in సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 వారి గురించి సమాచారం తెలిపాలన్నారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు క ్ ా డ ా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో సైబర్ మోసాలు



పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి కూడా సైబర్ నేరాల గురించి తెలుపాలన్నారు. ముఖ్యంగా వాట్సప్ వీడియో కాల్స్ కు అప్రమత్తంగా ఉండాలని, అత్యధిక లాభాలు వస్తాయనగానే తప్పుడు మార్గలు ఎంచుకోవద్దన్నారు. అదే విధంగా క్రెడిట్/డెబిట్ కార్డ్ నంబర్‌లు, పాస్‌వర్డ్‌లు, పిన్ మొదలైన వ్యక్తిగత వివరాలను అందించడానికి మోసగాళ్లు బాధితులకు మాయ మాటలు చెప్పి నష్టం చేస్తారన్నారు. సైబర్ మోసగాడు ఆన్లైన్ వెబ్ సైట్ షాపింగ్ చేయడానికి లాటరీని గెలుచుకున్నట్లు ఆశ చూపి ఖాతాలో డిపాజిట్ చేయడానికి పోస్ట్ డేటెడ్ చెక్‌ను అందజేస్తాడు. ముందుగా కొంత డబ్బులు డిపాజిట్ చేయడానికి ఒప్పించి మోసం చేస్తారన్నారు. సైబర్ నేరగాళ్ళు స్నేహితుడిగా లేదా బంధువులుగా నమ్మించడానికి నకిలీ ఖాతాలను సృష్టించి వాట్సాప్, పేస్ బుక్ కాల్స్ చేసి తరువాత వారిని ఏదో ఒక రూపంలో బెదిరించి డబ్బు లాక్కుంటారన్నారు. బ్యాంకులు, సంస్థలు, ఆధార్, పే టి ఎమ్ వాటి నుండి కాల్ చేస్తున్నాం అని ఓటీపీ లు, పాస్‌వర్డ్‌లు మొదలైన మీ సున్నితమైన ఆర్థిక వివరాలను అడుగితే సమాచారం ఎవ్వరికి ఇవ్వొద్దన్నారు. బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థలు మీ వినియోగదారు పేరు, పాస్‌వర్డ్ లేదా ఇతర బ్యాంక్ వివరాలను ఎప్పుడూ అడగరన్నారు. కొందరు ఫేస్ బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటూ తమ పిల్లలు కుటుంబ సభ్యుల వివరాలను, ఫొటోలను పేస్ బుక్‌లో పెడితే ఇలాంటి వాటి నుంచీ నేరగాళ్లు సమాచారం సేకరిస్తున్నారన్నారు. మీకు తెలియకపోతే ఆన్‌లైన్‌లోషాపింగ్‌చేయకూడదన్నారు.తెలిసిన మరియు నమ్మదగిన వెబ్‌సైట్‌లను మాత్రమే సందర్శించాలని, ఫ్రీ వైఫైని ఉపయోగించడం మానుకోవాలన్నారు. సోషల్ మీడియా ఖాతాలను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ప్రైవేట్,వ్యక్తిగత సమాచారాన్ని పబ్లిక్‌గా ఆన్‌లైన్‌లో భాగస్వామ్యం చేయవద్దని వివరించారు. మీరు మీ కంప్యూటర్‌ను ఉపయోగించనప్పుడు దాన్ని లాగ్ అవుట్ చేయాలని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. మీ మొబైల్‌ని యాక్సెస్ చేయడానికి ఎల్లప్పుడూ లాక్/పిన్/పాస్‌వర్డ్/వేలిముద్రను కలిగి ఉండాలన్నారు.ఏవైనా సందేహాలు ఉంటే, మీ ఆన్‌లైన్ కార్యకలాపాలలో మీకు సహాయం చేయడానికి, సమాచారం ఇవ్వడానికి ఎల్లప్పుడూ మీకు నమ్మిన వ్యక్తులకు మాత్రమే మీ పూర్తి వ్యక్తి గత సమాచారం ఇవ్వాలని ఎస్సై రామయ్య అవగాహనా కల్పించారు.

## ఎలాంటి రసీదు లేకుండా ఆవులను తరలిస్తున్న వ్యక్తిపై కేసు

**జన్నారం, జనవరి 08, సూర్య మేజర్ న్యూస్ :**
ఎలాంటి రసీదు లేకుండా ఆటో ట్రాలీ టిఎస్18 టి 4723లో రెండు ఆవులను అక్రమంగా తరలిస్తున్న జన్నారంకు చెందిన మహమ్మద్ అనే వ్యక్తిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజవర్ధన్ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు జన్నారం ఎస్బిఐ బ్యాంకు సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఆ రెండు ఆవులను గోశాలకు తరలించినట్లు రాజవర్ధన్ తెలిపారు.

## ఘనంగా భీమన్న దేవర 23వ జెండా పండుగ

**బెజ్జూర్,జనవరి 8,సూర్య మేజర్ న్యూస్:**
బెజ్జూర్ మండల వ్యాప్తంగా బుధవారం ఆదివాసి కొలవార్ సంక్షేమ సంఘం సభ్యులు భీమన్నదేవర 23వ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో డబ్బులు,బాజలతో మహిళలు బోనాలను ఎత్తుకొని దేవార్ల ఊరేగింపు నిర్వహించారు.అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి కొలవార్ సేవా సంఘం సభ్యులు,మహిళలు,యువకులు యువతులు పెద్ద ఎత్తున పాలొన్నారు.

## మధుసూదన్‌కు నివాళులర్పించిన దళిత సంఘాల నాయకులు

**బెల్లంపల్లి, జనవరి 8, సూర్య మేజర్ న్యూస్:**
మాల మహానాడు సీనియర్ నాయకులు కుసుమ మధుసూదన్ దశదినకర్మకు విచ్చేసి వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు దళిత రత్న కుంభాల రాజేష్, మాసం మురళి, గజ్జల రామ్నాథ్, బత్తుల రాజలింగు, అంగూరు సుభాష్, సబ్బని అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కుబీర్,జనవరి 08,సూర్య మేజర్ న్యూస్**
కుబీర్ మండలంలోని గోడాపూర్ గ్రామంలో శ్రీ నరేంద్ర మహారాజ్ రక్తదాన శిబిర కార్యక్రమాన్ని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు.అంతేకకుండా ప్రతి ఒక్కరూ "జీవిస్తూ రక్తదానం-వెళ్ళిపోతూ నేత్రదానం అనే నానుడితో ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు నాగభూషణం పాఠశాల విద్యార్థులు

**బోథ్, జనవరి 8,సూర్య మేజర్ న్యూస్ :** బోథ్ మండలకేంద్రంలో ని నాగభూషణం ఆంగ్లమాధ్యమిక పాఠశాలలో ఫిఫ్త్ క్లాస్ నిమిషి రెడ్డి ఫోర్త్ క్లాస్ హర్షిని విశ్వం అబకస్ అండ్ వేదిక్ మ్యాథ్స్ జోనల్ స్థాయి పోటీలలో గెలిచి, రాష్ట్ర స్థాయి అబకాస్ పోటీలకు ఎంపికఅయ్యారు. వీరికి ఫిబ్రవరి రెండో తారీఖున హైదరాబాద్లో స్టేట్ లెవెల్‌లో పాల్గొంటారని,వీరికి నిర్మల్ జిల్లా ఎ.ఎస్.పి ఉపేంద్ర రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని నాగభూషణం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ తెలిపారు.

## బెల్లంపల్లిలో విద్యుత్ కనెక్షన్లను సింగరేణి పునరుద్ధరించాలి.

### - కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్.

**బెల్లంపల్లి, జనవరి 8, సూర్య మేజర్ న్యూస్:**
సింగరేణి సంస్థ బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తి, కన్నాల బస్తి కాలనీల్లో రిటైర్డ్ కార్మికులు,కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లకు తొలగించిన విద్యుత్ కనెక్షన్లను వెంటనే పునరుద్దరించాలని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పొట్ల సురేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తొంగల మల్లేష్, అమనుల్లా ఖాన్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి క్వార్టర్లలో 5% శాతం మంది సింగరేణి కార్మికులు, మరో 50 శాతం మంది రిటైర్డ్ కార్మికులు నివసిస్తున్నారని వారుపేర్కొన్నారు. క్వాటర్లలో నివసిస్తున్న క్వార్టర్లకు విద్యుత్ కనెక్షన్లు తొలగించి కార్మికులను అంధకారంలోకి నెట్టి వేయడం సరైనది కాదన్నారు. సింగరేణి యాజమాన్యం వెంటనే బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తి, టేకుల బస్తి కాలనీల్లో క్వార్టర్లకు వెంటనే విద్యుత్‌సౌకర్యాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. యజమాన్యం వెంటనే విద్యుత్ కనెక్షన్‌ల పున రుద్దరణ చర్యలు చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి



**మంచిర్యాల ,సూర్య మేజర్ న్యూస్ :**
వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రహదారి భద్రతా మాసోత్సవాలు-2025లో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాత ద్వారా ఈ నెల 31వ తేదీ వరకు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం హాజీపూర్, గుడిపేట గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలు రోడ్డు ప్రమాదాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు, ఇతర వాహనాల చోధకులు సీట్బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, కూడళ్ళ వద్ద సిగ్నల్స్లు తప్పనిసరిగా అనుసరించాలని, నియంత్రిత వేగంతో వాహనాన్ని నడపాలని కళాకారులు తమ ఆట-పాట ద్వారా వివరించారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడుపకూడదని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలియజేశారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకుంటుందని, వేగ నిరోధకాలతో పాటు వాహనదారులు అర్థమయ్యే విధంగా ప్రమాద ప్రాంతాలు, మూలమలుపు ఇతర అన్ని ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తుందని, వాహనదారులు ఈ సూచికలను అనుసరించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కళాజాత నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కొప్పర్తి రవీందర్, బీర్పూర్ శ్రీనివాస్, ముల్కల్ల మురళి, చేగొండ నిరోష, వడ్కపురం రవికుమార్, వెల్తూరు పోశం, రాంటెంకి తిరుపతి, వావిలాల నాగలక్ష్మి పాల్గొన్నారు.